అమెర్ద రహదారికి మోక్షమెన్నడు?

- శంకుస్థాపన చేసి రెండున్నర ఏళ్లు
- నిర్మాణ బాధ్యతలు జలవనరులశాఖకు అప్పగింత
- ఆ నిర్ణయమే ఆలస్యానికి మూలం



అస్తవ్యస్తంగా ఉన్న అమెర్ద రహదారి

అశ్వాపురం: మండల పరిధిలోని అమెర్ద రహదారికి నిధులు మంజూరై రెండున్నర ఏళ్లు గడిచినా రహదారి నిర్మాణానికి మోక్షం కలగడం లేదు. రెండున్నర ఏండ్ల క్రితం అశ్వాపురం నుండి అమెర్ద మీదుగా అమ్మగారిపల్లి వరకు తారు రోడ్డు నిర్మాణానికి పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో పీఎంజీఎస్‌వై నిధులు 3.43 కోట్లు మంజూరు అయ్యాయి. సెప్టెంబర్ 28, 2020న రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ప్రధాన రహదారి నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు సీసీ రోడ్డు నిర్మించారు. అక్కడి నుంచి అమ్మగారిపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మించాల్సి ఉంది. బీటీ రోడ్డు పనులు చేపట్టలేదు. శంకుస్థాపన చేసి రెండున్నర ఏండ్లు గడిచినా బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. రహదారి అస్తవ్యస్తంగా ఉండి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అమెర్ద, అమెర్ద కాలనీ, కొర్సవారిగూడెం, తెల్లంవారిగుంపు గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి రావాలంటే రహదారి అధ్వానంగా ఉండి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నో ఏళ్ల విన్నవించగా రహదారికి నిధులు మంజూరయ్యాయని నిధులు మంజూరై శంకుస్థాపన చేసినా రహదారి నిర్మించడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు.

జలవనరుల శాఖకు నిర్మాణ బాధ్యతలు

అమెర్ద రహదారి వెంబడి సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ ఉంది. కుమ్మరిగూడెంలో సీతమ్మ సాగర్ బ్యారేజీ నిర్మిస్తున్నారు. సీతమ్మ సాగర్ బ్యారేజీ వద్దకు వెళ్లేందుకు రహదారిపై భారీ వాహనాలు, యంత్రాలు తిరుగుతాయని పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు నిర్మిస్తే కొన్ని రోజులకే రోడ్డు ధ్వంసం అవుతుందని బీటీ రోడ్డు నిర్మాణం ఆపివేశారు. రహదారి నిర్మాణ బాధ్యతను జలవనరులశాఖకు బదలాయించాలని పంచాయతీరాజ్, జలవనరుల శాఖ అధికారులు సంయుక్తంగా నిర్ణయం తీసుకున్నారు. సీతమ్మ సాగర్ బ్యారేజీ వద్దకు వెళ్లడానికి ఇదే ప్రధాన రహదారిగా ఉంటుందని రహదారి నిర్మాణాన్ని జలవనరులశాఖకు ఇచ్చేందుకు అనుమతించాలని ఇరుశాఖల అధికారులు ఉన్నతాధికారులకు నివేదించారు. ఉన్నతాధికారులు ఆమోదం తెలిపారు. రహదారి నిర్మాణం తర్వాత రహదారి నిర్వహణ బాధ్యత మాత్రం పంచాయతీరాజ్ శాఖ వారు చూడాలని నిర్ణయించారు. ఈ మేరకు అమెర్ద రహదారిని జలవనరులశాఖ ఆధ్వర్యంలో నిర్మించాల్సి ఉంది. పర్యావరణ అనుమతులు లేక సీతమ్మ సాగర్ ప్రాజెక్ట్ పనులు నిలిచిపోయాయి. దీంతో రహదారి పనులు వెనుకబడ్డాయి. పనుల పునఃప్రారంభానికి మూడు నెలలకు పైగా సమయం పట్టే అవకాశం ఉంది. రహదారి నిర్మాణం ఇప్పట్లో చేపట్టే అవకాశం లేదు. మరోరకంగా అయినా ఈ రోడ్డు నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

ఇబ్బంది పడుతున్నాం..



అమెర్ద రహదారి అధ్వానంగా ఉండి తీవ్ర ఇబ్బంది పడుతున్నాం. రహదారి గుంతలయమై అశ్వాపురం వెళ్లడానికి నానా అవస్థలు పడుతున్నాం. ఎన్నో ఏళ్లుగా రహదారి నిర్మాణాన్ని పట్టించుకోవడం లేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రహదారి నిర్మాణంపై దృష్టి సారించాలి.

– బోళ్ల గంగరాజు, పాత అమెర్ద

రహదారి నిర్మించాలి..



అమెర్ద రహదారి అస్తవ్యస్తంగా ఉండి స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సీతారామ ప్రాజెక్ట్ కెనాల్, సీతమ్మ సాగర్ ప్రాజెక్ట్ వాహనాలు తిరిగి రహదారి అధ్వానంగా మారింది. సంబంధిత అధికారులు తక్షణమే రహదారి నిర్మించాలి.

– మేకల అంజిబాబు, అంబేద్కర్‌నగర్, అమెర్ద పంచాయతీ

నిర్మాణం చేపడుతాం..



అమెర్ద రహదారి సీతమ్మ సాగర్ బ్యారేజీ వద్దకు వాహనాలు, యంత్రాలు వెళ్లేందుకు అనువుగా ఉంటుంది. మా అభ్యర్థన మేరకు ఉన్నతాధికారులు రహదారి నిర్మాణం బాధ్యత మాకు అప్పగించారు. వర్షాకాలం తర్వాత జలవనరుల శాఖ ఆధ్వర్యంలో రహదారి నిర్మాణం చేపడుతాం.

– శ్రీనివాసరెడ్డి, ఈఈ, జలవనరులశాఖ

నిల్వ నీటిలో గంబుషియా చేపలు

అశ్వాపురం: మండల పరిధిలోని అశ్వాపురం, జగ్గారం గ్రామాల్లో మంగళవారం మండల వైద్యాధికారి డాక్టర్ సంకీర్తన ఆధ్వర్యంలో మురికినీటి నిల్వలు, పెద్ద గుంతలు, చిన్న చెరువుల్లో లార్వాను తినే గంబుషియా చేపలు వదిలారు. సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగీ జ్వరాలు ప్రబలుతున్న దృష్ట్యా నీటి నిల్వలు లేకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్యాధికారి సంకీర్తన ప్రజలకు సూచించారు. తుమ్మలచెరువు, ఎన్‌టీఆర్ కాలనీ గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపీఓ శ్రీనివాస్, సర్పంచ్ సున్నం రాంబాబు, పంచాయతీ కార్యదర్శి కృష్ణచైతన్య, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

మణుగూరురూరల్: మండల పరిధిలోని గ్రామాల్లో మురికినీటి గుంతల్లో, చెరువులో మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం గంభూషియా చేపలను పీహెచ్‌సీ డాక్టర్ నిశాంత్‌రావు వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మురికి గుంటల్లో గంబుషియా చేపలను వదలడం వల్లన అవి దోమలార్వాలను తిని దోమ వృద్ధి నివారణకు దోహదపడతాయన్నారు. అనంతరం బుగ్గ, ఖమ్మంతోగు, రేగులగండి, బాపనకుంట, శివలింగాపురం రామానుజవరం, కమలాపురం గ్రామాల్లో వైద్యశిబిరాలు నిర్వహించి.. ఆయా గ్రామస్తులకు వైద్యపరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ వెంకటేశ్వరరావు, సబ్ యూనిట్ ఆఫీసర్ లింగ్యా నాయక్, వైద్యసిబ్బంది రాంప్రసాద్, ఉమేస్ పాల్గొన్నారు.



మణుగూరురూరల్: మురికిగుంతలో చేపలు వదులుతున్న డాక్టర్ నిశాంత్‌రావు

విద్యుత్ సరఫరాకు అంతరాయం

కరకగూడెం: నేడు కరకగూడెం సబ్‌స్టేషన్ 11కేవీ కరకగూడెం లైన్ మరమ్మతుల కారణంగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కరకగూడెం, చిరుమళ్ల, రాయనపేట, వెంకటాపురం, కొలూరు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు కరకగూడెం విద్యుత్ శాఖ ఏఈ నరేందర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

వైద్యుడికి సన్మానం

భద్రాచలంటౌన్: ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు జమాల్‌ఖాన్ ఇటీవల ఢిల్లీలో వైద్య సన్మాన్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను ఎటపాకలోని వైద్యశాలలో భద్రాద్రి అబ్దుల్ కలాం ఫౌండేషన్ సభ్యులు మంగళవారం కలిసి సన్మానించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు మస్తాన్‌తో పాటు ఉస్మాన్, ఇమాన్, అమీర్, ఖలీల్, అలీ, సాదిక్, అర్షద్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

కోతుల నుంచి కాపాడాలి

బూర్గంపాడు: గ్రామీణ ప్రాంతాల్లో రోజురోజుకూ పెరుగుతున్న కోతుల బెడద నుంచి ప్రజలను కాపాడాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకుడు డి.పున్నంచంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో కోతుల బెడదతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు కూడా భయపడుతున్నారని తెలిపారు. కోతులు వృద్ధులు, పిల్లలపై, మహిళలపై ఎగబడి గాయపరుస్తున్నాయని, ఇలాంటి ఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆయుర్వేద వైద్య శిబిరం

దుమ్ముగూడెం: మండలంలోని పర్ణశాలలో ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో పర్ణశాల, ఆర్లగూడెంలలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా రోగులను పరీక్షించి వారికి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు రాజేష్,ఉషారాణిలు మాట్లాడుతూ.. ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందజేసిన దోమ తెరలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మెహబూబ్, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫాం

అశ్వాపురం: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు లయన్స్‌క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ పిల్లారిశెట్టి హరిబాబు మంగళవారం 40 జతల యూనిఫాం వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూజజ కళాశాల అభివృద్ధికి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కృషి చేస్తామన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సత్యప్రకాష్, అధ్యాపకుడు తారాప్రసాద్, జిల్లా క్యాబినేట్ సెక్రటరి సాతులూరు సత్యనారాయణ, రీజినల్ చైర్మన్ రాజయ్య, జోనల్ చైర్మన్ కృష్ణమోహన్, మణుగూరు క్లబ్ అధ్యక్షుడు గాజుల పూర్ణచందర్‌రావు, డాక్టర్ సమ్మయ్య, బేతంచర్ల వెంకటేశ్వర్లు, గాజుల రమేష్, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అత్యుత్సాహం మానుకోవాలి



మాట్లాడుతున్న ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కెచ్చెల రంగారెడ్డి

చర్ల: వరద బాధితుల పట్ల పోలీసుల అత్యుత్సాహాన్ని మానుకోవాలని, ప్రభుత్వ భూమిపై పోలీసుల కంటే ప్రజలకే ఎక్కువ అధికారం ఉంటుందని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కెచ్చెల రంగారెడ్డి అన్నారు. చర్ల మండలంలోని గోదావరి వరద ముంపు ప్రాంతాల బాధితులు ముంపు నుంచి రక్షణ పొందేందుకు తమకు ఎత్తైన ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలను ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ చర్లలోని సర్వే నంబర్ 117లోని ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేస్తూ ఆందోళన నిర్వహిస్తున్న క్రమంలో మంగళవారం కెచ్చెల రంగారెడ్డి ఆ ప్రాంతాన్ని సందర్శించి మాట్లాడారు. గోదావరి వరద బాధితులు చేస్తున్న పోరాటం న్యాయమైనదేనని దీనికి పార్టీలకు అతీతంగా అందరూ మద్దతు తెలపాలని ఆయన కోరారు. వరద బాధితులకు ఇంటి స్థలం ఇవ్వాలా వద్దా అన్న అనేది అధికారులు, ప్రభుత్వం తేలుస్తుందని అప్పటి వరకు ఈ విషయంలో పోలీసుల అత్యుత్సాహాన్ని తగ్గించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ముద్దా బిక్షం, మండల కార్యదర్శి కొండా చరణ్, పీడీఎస్‌యూ డివిజన్ కార్యదర్శి మునిగల శివ, వరద బాధితుల పోరాట సంఘం అధ్యక్ష కార్యదర్శులు బోడా సందీప్, కొండా కౌషిక్, గోదావరి ముంపు ప్రాంత బాధితులు పాల్గొన్నారు.

అది బీఆర్ఎస్ బంధు..

భద్రాచలంటౌన్: తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బంధును బీఆర్ఎస్ బంధుగా ఆ పార్టీ నాయకులు మార్చారని భద్రాచలం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సరెళ్ల నరేష్ మంగళవారం ఓ ప్రకటనలో ఆరోపించారు. ప్రతి మండలంలో బీఆర్ఎస్ నాయకులు, ఎంపీడీఓలు కుమ్మక్కై వారికి అనుకులంగా ఉండే వారి పేర్లను ఫైనల్ చేస్తున్నారని విమర్శించారు. పైగా ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తున్నారని, బీసీబంధు మొదటి, రెండో లిస్టులతో ఎమ్మెల్యేకి ఏ సంబంధమూ లేదని స్పష్టం చేశారు. ఇలా తప్పుడు ప్రచారం చేయడంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు.

సమస్యలను తక్షణమే పరిష్కరించాలి



భద్రాచలంఅర్బన్: నినాదాలు చేస్తున్న రెండో ఏఎన్ఎంలు

మణుగూరురూరల్: సెకండ్ ఏఎన్ఎంల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. పర్మినెంట్ చేయాలని, ఇచ్చిన కొత్త నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సెకండ్ ఏఎన్ఎంలు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె మంగళవారం ఏడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా నాయకులు ఆర్.లక్ష్మీనారాయణ, జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్, గొడిశాల రాములు, తోలెం నాగేశ్వరరావులు మాట్లాడారు. సీపీఐ నాయకులు ఎస్‌కె సర్వర్, అక్కి నర్సింహరావు, మంగి వీరయ్య, గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోందె కుటుంబరావు, సెకండ్ ఏఎన్ఎంలు ఇందిర, సుమలత, సంధ్య, సుజాత, శాంతకుమారి, పార్వతి, రాధ తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలంఅర్బన్: రాష్ట్ర వ్యాప్తంగా రెండో ఏఎన్ఎంలు చేస్తున్న సమ్మెపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని రెండో ఏఎన్ఎంల భద్రాచలం నియోజకవర్గ నాయకులు బాలనాగమ్మ, సారికలు డిమాండ్ చేశారు. భద్రాచలంలో గత ఏడు రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరం అన్నారు. సమ్మెలో రెండో ఏఎన్ఎంలు వీరభద్రమ్మ, సమ్మక్క, స్వరాజ్యలక్ష్మి, విజయలక్ష్మి, స్వాతి, పూర్ణ, పద్మ, ముత్తమ్మ, శ్యామల, భూలక్ష్మి, భద్రమ్మ, సరస్వతి, విజయ, సుభద్ర, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

కలుపు నిర్మూలనపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త విజయకృష్ణ

అశ్వారావుపేటరూరల్: వయ్యారి భామ (పార్థినియం) కలుపు మొక్కల నివారణపై మంగళవారం అవగాహన కల్పించారు. స్థానిక ఉద్యాన పరిశోధన కేంద్రంలో శాస్త్రవేత్త హెడ్ డాక్టర్ జి.విజయకృష్ణ ఆధ్వర్యంలో వయ్యారిభామ కలుపు మొక్క వల్ల కలిగే అనర్థాలు, దీనిని నివారించే పద్ధతుల గురించి వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది ఎండి హుస్సేన్, కట్టా సుబ్బారావు, నరేందర్, ప్రసాద్, టైమ్ స్కేల్ వర్కర్లు పాల్గొన్నారు.

స్థాయికి మించి వైద్యం చేయొద్దు

చర్ల: మండలంలోని గ్రామీణ వైద్యులు వారి పరిధి మించి వైద్యం చేయొద్దని చర్ల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ హెచ్చరించారు. మంగళవారం కొయ్యూరు (చర్ల) ప్రభుత్వ వైద్యశాలలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గ్రామీణ వైద్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ వైద్యులు ఎట్టి పరిస్థితుల్లోనే వారి పరిధి మించి వైద్యం చేయొద్దని, జ్వర బాధితుల సమాచారాన్ని ఖచ్చితంగా వైద్యాధికారులకు తెలియజేయాలని అన్నారు. సమావేశంలో ఎంపీపీ గీదా కోదండరామయ్య, డీపీఎంఓలు సీహెచ్ సత్యనారాయణ, ఏ ముత్యాలరావు, సబ్ యూనిట్ ఆఫీసర్ హనుమంతరావు, హెచ్ఈఓ వేణుగోపాలకృష్ణ, హెల్త్ సూపర్‌వైజర్ రాంప్రసాద్, వైద్య సిబ్బందితో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

పీఓకు ఎస్ఎఫ్ఐ వినతి

భద్రాచలం: భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని గిరిజన విద్యాసంస్థల్లో ఉన్న సమస్యలను పరిష్కారించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ మంగళవారం భద్రాచలం ఐటీడీఏ పీఓ ప్రతీక్ జైన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్రా వీరభద్రం, జిల్లా ఉపాధ్యక్షుడు సంద్ర భూపేందర్‌లు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా విద్యారంగ, సంక్షేమ హాస్టళ్ల సమస్యలు పరిష్కరించాలని 20 మండలాల్లో, 10 రోజుల పాటు, 1000 కిలోమీటర్లు సంఘర్షణ సైకిల్ యాత్ర నిర్వహించామని తెలిపారు. ఈ అధ్యయనం అనంతరం గిరిజన శాఖ విద్యాసంస్థల్లో పలు సమస్యలు ఉన్నట్లు గుర్తించామని, వీటిపై అధ్యయనం అనంతరం బుక్‌లెట్ రూపంలో అందజేస్తామని వెల్లడించారు. సమస్యల పరిష్కారానికి వినతిపై సానుకూలంగా స్పందించిన పీఓ.. పరిష్కారం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో రవీంద్ర, కార్తీక్ ఉన్నారు.

ప్లేట్లు, గ్లాసులు పంపిణీ

ములకలపల్లి: మండల పరిధిలోని ఎలకంవారి గుంపు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు లయన్స్‌క్లబ్ ఆఫ్ పాల్వంచ, కిన్నెరసాని ఆధ్వర్యంలో ప్లేట్లు, గ్లాసులను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగ మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కీసరి శ్రీను, క్లబ్ అధ్యక్షుడు కేధారేశ్వరరావు విద్యార్థులకు పంపిణీ చేశారు. క్లబ్ సెక్రటరీ రేపాక ప్రసాదరావు, ట్రెజరర్ రంజాన్, క్లబ్‌సభ్యులు పాండురంగాచారి, చిట్లూరి రంజిత్, కొమ్ము నాగరాజు, తానం శ్రీనివాసరావు, అనంతుల మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల ధర్నా

భద్రాచలంటౌన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు రూ.9 వేలకు తగ్గకుండా పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రామారావుకి వినతి పత్రం అందజేసి ఢిల్లీలోని ప్రధాని కార్యాలయానికి పంపే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చల్లగుళ్ల నాగేశ్వరరావు, ఎమ్‌వీఎస్ నారాయణ, బందు వెంకటేశ్వరరావు, ఎస్ఎల్‌వీ ప్రసాద్, కోటేశ్వరరావు, అజయ్‌కుమార్, నరసింహారావు, రామ్మోహన్‌రావు, సుబ్బారావు, సత్యనారాయణ, కిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

అశ్వాపురం: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ఆ పార్టీ పినపాక నియోజకవర్గ నాయకురాలు పోలెబోయిన శ్రీవాణి అన్నారు. కాంగ్రెస్ ప్రజా చైతన్య యాత్రలో భాగంగా మండల పరిధిలోని సీతరాంపురం గ్రామంలో శ్రీవాణి ఆధ్వర్యంలో మంగళవారం 'తిరగబడదాం–తరిమికొడదాం' కార్యక్రమం చేపట్టి ఇంటింటికీ తిరిగి బీఆర్ఎస్, బీజేపీపై ప్రజా చార్జ్‌షీట్‌ను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు సతీష్, వెంకటరెడ్డి, భాస్కర్, రామిరెడ్డి, తూపుడి శ్రీనివాస్, కేతమళ్ల రమణ, గంగిరెడ్డి సోదరులు, గట్ల శ్రీనివాసరెడ్డి, మారయ్య, నాగేశ్వరరావు, వెంకటేశ్వరరెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

రాజీ అయ్యే కేసులను గుర్తించాలి



పోలీసులకు సూచనలిస్తున్న న్యాయమూర్తి వెంకటేశ్వర్లు

భద్రాచలంఅర్బన్: సెప్టెంబర్ 9న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌కు పెండింగ్ కేసులు అన్నింటిని గుర్తించి రాజీ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని భద్రాచలం ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం భద్రాచలం డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులతో స్థానిక కోర్టు ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. లోక్ ఆదాలత్‌లో రాజీ అయ్యే కేసులపై దృష్టి పెట్టాలని, ప్రధానంగా క్రిమినల్, డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రాఫిక్ చలాన్ కేసులతో పాటు మరికొన్ని రాజీ చేయడానికి దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. సమావేశంలో ఏపీపీ దుర్గాభాయి, భద్రాచలం టౌన్ సీఐ నాగరాజు రెడ్డి, ఎస్సైలు పీవీఎస్ రావు, మధుప్రసాద్, బూర్గంపాడు ఎస్ఐ రాజ్‌కుమార్ యాదవ్, భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్, కోర్టు కానిస్టేబుళ్లు చందు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య మహిళా క్లినిక్ పరిశీలన



క్లినిక్‌లో ఓపీ రికార్డులు పరిశీలిస్తున్న డాక్టర్లు బాలాజీ, మణికంఠారెడ్డి

అన్నపురెడ్డిపల్లి: మండలంలోని ఎర్రగుంట పీహెచ్‌సీలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా క్లినిక్‌ను జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ బాలాజీ, అసంక్రమిక వ్యాధుల నివారణాధికారి డాక్టర్ మణికంఠారెడ్డి మంగళవారం పరిశీలించారు. ఆరోగ్య మహిళా క్లినిక్ ఓపీని, మహిళలకు అందిస్తున్న వైద్య సేవలను వైద్యాధికారిణి డాక్టర్ ప్రియాంకను అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీని క్షుణ్ణంగా తనిఖీ చేసి, వైద్య సిబ్బందికి తగిన సలహాలు, సూచనలు చేశారు. ఆశా కార్యకర్తలకు హెచ్‌బీఎన్‌సీ కిట్లు, పీహెచ్‌సీలో డెలివరీ అయిన బాలింతకు కేసీఆర్ కిట్‌లను అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ తన్మయి, హెచ్ఈఓ కృష్ణయ్య, హెచ్ఎస్ నాగేశ్వరరావు, హెచ్‌వీ శారారాణి, ఫార్మసిస్టు ప్రసాద్, ఎల్‌టీ కల్యాణ్, ఆశాలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి

పినపాక: అధికారులు, ప్రజాప్రతినిధులు సమయపాలన పాటించాలని ఎంపీపీ గుమ్మడి గాంధీ హెచ్చరించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అధికారులు వారి శాఖల ప్రగతి నివేదికలను సమావేశంలో వివరించారు. ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతోందని వాటిని వివరించేందుకు అధికారులకు సమయం దొరకడం లేదా అని ప్రశ్నించారు. కాగా, సమావేశానికి ఇనపాక ప్రభుత్వ వైద్యురాలు కాస్త లేటుగా వచ్చారు. దీంతో సమయపాలన పాటించి ప్రజల ప్రాణాలను కాపాడలని ఎంపీఓ వైద్యురాలికి సూచించారు. స్పందించిన వైద్యురాలు.. మండలంలో వైద్యం సకాలంలో అందిస్తున్నామని, పారిశుద్ధ్యం లోటుపాట్లు వల్లే ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని తెలిపి, ప్రగతి నివేదికను సమర్పించి వెళ్లిపోయారు. శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఎంపీఓ తెలిపారు.

ప్రభుత్వ విప్ రేగాకు సన్మానం



కరకగూడెం: విప్ రేగాను సన్మానిస్తున్న మైనార్టీ నాయకులు

అశ్వాపురం: పినపాక నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎంపికైన ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావును మణుగూరులో క్యాంపు కార్యాలయంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షేక్ నయీం, సయ్యద్ యాకూబ్‌అలీ, మహమ్మద్ జిలానిపాషా, సాదిక్‌పాషా, సత్తార్, అబ్దుల్ అహ్మద్, చాంద్‌పాషా, సయ్యద్ జానిషాహిద్, అబ్దుల్ అజీజ్, అబ్దుల్ వహీద్, యాకూబ్‌పాషా, అన్సారీ, అబ్దుల్‌బారి పాల్గొన్నారు.

కరకగూడెం: పినపాక ఎమ్మెల్యే అభ్యర్థిగా రేగా కాంతారావును ప్రకటించడంపై అయన సొంత మండలమైన కరకగూడెంలో నాయకులు, పార్టీ కార్యకర్తలు సంబరాలు జరుపుకుంటున్నారు. మంగళవారం కుర్నవల్లిలోని విప్ రేగా నివాసంలో ముస్లిం మైనార్టీ నాయకుడు, మండల కో–అప్షన్ సభ్యుడు షేక్ సోందుపాషా ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఎంపీపీ రేగా కాళిక, పార్టీ మండల మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

చిరంజీవి జన్మదిన వేడుకలు

దుమ్ముగూడెం: మండలంలోని లక్ష్మీనగరం మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. లక్ష్మీనగరం సెంటర్‌లో అభిమానుల మధ్య ఘనంగా కేక్ కట్ చేశారు. అనంతరం సీఎస్ఐ స్కూల్ వద్ద పిల్లలకు చాక్లెట్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి అభిమాన సభ్యులు పూదోట సూరిబాబు, కనుబుద్ధి దేవా, పత్తివాడ జగదీష్ ,యడ్ల శివ, రామారావు, కొండపల్లి నరేంద్ర, తుంపెల్లి ఏసు, అల్లాడి శ్రీకాంత్, గడ్డం బాలాజీ, తంతరపల్లి వెంకటేశ్వరరావు, కొత్తూరి ప్రవీణ్, చిరంజీవి చంద్రశేఖర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని సరస్వతి శిశుమందిర్ విద్యాలయంలో సినీ హీరో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను భద్రాద్రి చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి చిన్నారులకు స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో బిర్రు సుధాకర్, శ్రీనివాస్, కార్తిక్, సాకేత్, సురేంద్ర, ప్రకాష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ భద్రాద్రి సేవలు విస్తరించాలి

భద్రాచలంఅర్బన్: నిరంతరం మొక్కలు నాటి భద్రాచలాన్ని పచ్చదనంగా మార్చిన గ్రీన్ భద్రాద్రి సేవలు రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించి పచ్చని హరిత తెలంగాణ సాధనకు కృషి చేయాలని ఎస్‌బీఐ లైఫ్ స్టేట్ హెడ్ కె.అర్జున్‌రావు అన్నారు. ఈ మేరకు మంగళవారం గ్రీన్ భద్రాద్రి వారి ఆధ్వర్యంలో స్థానిక శ్రీఅభయాంజనేయ స్వామి వారి పార్క్ వద్ద మొక్కలు నాటే కార్యక్రమంలో కె.అర్జున్‌రావు–శారద దంపతులు పాల్గొన్నారు. మొక్క నాటారు. సంస్థ అధ్యక్షుడు బెల్లంకొండ రాంబాబు, ప్రధాన కార్యదర్శి శ్రీరంగం సంపత్, కోశాధికారి విష్ణుమొలకల సుబ్రహ్మణ్యం, మాజీ అధ్యక్షుడు బోగాల శ్రీనివాసరెడ్డి, కావి శెట్టి కృష్ణార్జున రావు, ఉప్పాడ రాంప్రసాద్ రెడ్డి, రాచమళ్ళ రాము, వరంగల్ డీఆర్‌యం.రవీందర్ రెడ్డి, డెవెలప్మెంట్ మేనేజర్ కిరణ్ కుమార్, బ్రాంచ్ మేనేజర్, కృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షల వెల్లువ

దమ్మపేట: అశ్వారావుపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటనపై ప్రజాప్రతినిధులు, నాయకులు ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని తాటిసుబ్బన్న గూడెం గ్రామంలోని ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. వారిలోజెడ్పీటీసీలు, రైతు సమితి నాయకులు, సొసైటీ చైర్మన్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు

స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటితమైన నేపథ్యంలో బీఆర్ఎస్ మండల శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో భారీగా టపాసులు పేల్చారు. అనంతరం మిఠాయిలు కార్యకర్తలకు పంచుతూ, ఒకరికొకరు తినిపించుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు దారా యుగంధర్, దారా మల్లిఖార్జునరావు, దొడ్డాకుల రాజేశ్వరరావు, చిన్నశెట్టి సత్యనారాయణ, అబ్దుల్ జిన్నా, వీరబాబు పాల్గొన్నారు.



ములకలపల్లిలో సంబురాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

ములకలపల్లి: మెచ్చా నాగేశ్వరరావు పేరుప్రకటించడంపై బీఆర్ఎస్ నాయకులు ములకలపల్లి ప్రధాన సెంటర్‌లో మంగళవారం డప్పువాయిద్యాల నడుమ టపాసులు కాల్చారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి, అంజలి ఘటించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, ఎంపీపీ మట్ల నాగమణి, ఎంపీటీసీ శనగపాటి మెహరమణి, సొసైటీ డైరెక్టర్ చీకటి ప్రకాశ్, సర్పంచ్‌లు కారం సుధీర్, బైటి రాజేశ్, సున్నం సుశీల, నాయకులు కొమరయ్య, కొండవీటి రాజారావు, మేకల పెద్దవెంకన్న, సీతారాములు, బిక్కుమళ్ల సుధాకర్, కోంద్రు సుందర్‌రావు పాల్గొన్నారు.